
## నేడు అమావాస్య సందర్భంగా సూర్య దేవాలయంలో ప్రత్యేక చండీ హోమం..



విభారే న్యూస్ సెప్టెంబరు 20 కర్నూలు జిల్లా ప్రతినిధి..21.09. 2025 ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 9 గంలకు నవగ్రహ, లక్ష్మి గణపతి, మూల మంత్ర సహిత చండీహోమం నిర్వహించబడును. ఈ చండీహోమం చేసుకోవటం వలన సమస్త శత్రు, రుణ, రోగ, బాధలు తొలగి సకల కార్య జయం కలుగుతుంది. అమ్మవారి అనుగ్రహం వలన ఆయురారోగ్య ఐశ్వర్యములుసిద్ధించిచండీ పరదేవతఅనుగ్రహం కలుగుతుంది. హోమం ప్రధానంగా :-4000/-సంకల్పం:-116/- సంప్రదించవలసిన నెం :- డి.లక్ష్మీనరసింహ శర్మ:-8008774086 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్. 8896123777.ఆఫీసుల్యాండ్‌ఫోనునెంబరు.. 08518-234388

## నేడు అమావాస్య సందర్భంగా సూర్య దేవాలయంలో కార్య సిద్ధి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు..




విభారే న్యూస్ సెప్టెంబరు 20 కర్నూలు జిల్లా ప్రతినిధి.నేడు ఆదివారం అమావాస్య సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి శత్రు నివారణ, బాలగ్రహ దోష నివారణ, శని గ్రహ దోష నివారణ, బుద్ధి,బలం,యశో ,ధైర్యం, కార్యసిద్ధి, కొరకు ఉదయం 10 గంటలకు సింధూరార్చన జరుగును. పూజలో పాల్గొన్న భక్తులకు ఆంజనేయ స్వామి డాలరు సింధూరం ప్రసాదంగా ఇవ్వబడును.రుసుము 250-/ గుమ్మడికాయ -300/- సంప్రదించవలసిన నెం :- అశోక్కుమారాచార్యులు9032577369.దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు.. 8896123777ఆఫీసు ల్యాండ్ ఫోన్ నెంబర్. 08518-234388.

## మధుమణి చారిటబుల్ సొసైటీ

### - ప్రభుత్వ ఆసుపత్రికి ఆరు సీలింగ్ ఫ్యాన్లు వితరణ




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 20:నంద్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎం సి హెచ్ బ్లాక్‌లో రోగులు వేచి ఉండే హాల్‌లో ఏర్పాటు చేయడానికి, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో మధుమణి నర్సింగ్ హోమ్ మరియు మధుమణి చారిటబుల్ సొసైటీ తరపున రూ.15 వేల విలువైన ఆరు సీలింగ్ ఫ్యాన్లు శనివారం అందజేశారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి కి, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు, మధుమణి చారిటబుల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మధుసూదన రావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ లు క్యాజువాలిటీ విభాగం దగ్గర ఫ్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లీశ్వరి ఐఎంఏకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ, ఐఎంఏ చేపట్టే అనేక సేవా కార్యక్రమాలలో భాగంగానే ఈ సీలింగ్ ఫ్యాన్లు అందజేశామని, భవిష్యత్తులో కూడా ప్రజల సౌకర్యార్థం సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ జ్యోతి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీవాణి

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 20-: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని వారి కార్యాలయంలో నంద్యాల రూరల్ ఎమ్మార్వో శ్రీవాణి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో వస్తే వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా పారదర్శక పాలన అందించాలనే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేయాలని ఆదేశించారు.ఎమ్మార్వో శ్రీవాణి మాట్లాడుతూ తన పరిధిలోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో సమన్వయం చేస్తానని తెలిపారు.మంత్రి సూచనల ప్రకారం మరింత చురుకైన పాలన అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.




## 22.09.2025 ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుండి 02.10.2025 గురువారం విజయదశమి వరకు సూర్య దేవాలయంలో మహా గౌరీ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములు...

విభారే న్యూస్ సెప్టెంబర్ 20 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీదేవి శరన్నవరాత్ర దసరా మహత్సవములు-2025 జయ గురుదత్త శ్రీ మాత్రేనమః శ్రీ గురుదత్తఓం సర్వమంగళ మాంగల్యే శివేసర్వార్ధ సాధికే శరణ్య త్ర్యంబకే గౌరి నారాయణీ నమోస్తుతే 22-09-2025 సోమవారం నుండి ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి మొదలు 02-10-2025 గురువారం వరకు విజయదశమి పర్యంతము శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ మహాగౌరీ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములు శ్రీ విద్యా సంప్రదాయానుసారం విశేషముగా నిర్వహించబడును. ఈ పది రోజులు అమ్మవారికి ప్రాతఃకాలంలో అభిషేకము, విశేష అర్చనలు, శ్రీ లలితా సహస్రనామార్చనలు జరుగును. తిరిగి రాత్రికాలము షోడషోపచార పూజ, సహస్రనామార్చన , ప్రతి రోజు ఒక విశేష ద్రవ్యముచే అర్చన మహా మంగళ హారతులు జరుపబడును. ప్రతి రోజు లఘు శ్రీచక్ర పూజ పాదుకానుష్టాన పూజలు జరుగును. విశేష దినములయందు కుమారీపూజ, సువాసినీ పూజ,ప్రతిరోజు చండీ సప్తశతి పారాయణం కార్యక్రములు నిర్వహించబడును. శరత్కాలము నందు చేసే అమ్మవారి జపం, అర్చనలు, హోమాలు విశేషమైన ఫలితములు ఇవ్వగలవు. ఈ నవరాత్రులలో చేసే దేవీ అనుష్ఠానము ఉపాసనలు పూజలవలన సమస్తమైన దారిద్ర్య, దుఃఖ, భయాదులు, శత్రు, రుణ, రోగ బాధలు తొలిగిపోయి. ఆయురారోగ్య ఐశ్వర్య భోగభాగ్యాలు లభించగలవు.అమ్మవారి దయవలన ఇహ పర సౌఖ్యాలు సిద్ధించగలవు.10 రోజుల అమ్మవారి అలంకరణ, విశేష పూజలు 22-09-2025 సోమవారం (బాలాత్రిపురసుందరి) వక్కలతో అర్చన 23-09-2025 మంగళవారం అన్నపూర్ణాదేవి పసుపు కొమ్ములతో అర్చన 24-09-2025 బుధవారం (గాయత్రి దేవీ) కొబ్బరికాయలతో అర్చన, 25-09-2025 గురువారం గురువారం (మహా గౌరీ దేవి)గాజులతో అర్చన26-09-2025 శుక్రవారం (మహాలక్ష్మి ధనలక్ష్మి పూజ ),27-09-2025 శనివారం (లలిత మహా త్రిపుర సుందరి) రవికలతో అర్చన, కుమారి పూజ,28-09-2025 ఆదివారం( రాజశ్యామల అలంకారం )సువాసిని పూజ పూజ,29-09-2025 సోమవారం మూల నక్షత్రం (సరస్వతి పూజ ) పుస్తక పూజ,30-09-2025 మంగళవారం మహాదుర్గ అలంకరణ) నిమ్మకాయలతో అర్చన.01-10-2025 బుధవారం (మహర్నవమి చండీ హోమం మహా పూర్ణహుతి). తమలపాకులతో అర్చన.02-10-2025 గురువారం)విజయదశమి రాజరాజేశ్వరి అలంకరణ) శమీపూజ.ఈ 10 రోజుల పూజకు 300/-.తొమ్మిది రోజుల చండి (నవ చండి)సప్తశతి పారాయణమునకు సంకల్పం-516/01-10-2025 బుధవారం చండి హోమం ప్రధానంగా 4000/-చండి హోమ సంకల్పం 116/- ప్రతి రోజు కార్యక్రమ వివరములు సమయం ఉదయం 9 గం నుండి 10 గం వరకు లలిత సహస్రనామార్చన, 11:30 గం నుండి మధ్యాహ్నం



2 గం వరకు చండీ సప్తశతి పారాయణం,సాయంకాలం 6 గం నుండి 8 గం వరకు విశేష పూజలు మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదాల వితరణ.సంప్రదించవలసిన నెం :- డి.లక్ష్మీనరసింహ శర్మ :- 8008774086 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు. .8896123777.ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు.08518-234388

## 22వ తేదీ సోమవారం నుండి దేవి శరన్నవరాత్రి మహోత్సవములు ప్రారంభం..



విభారే న్యూస్ ఎమ్మిగనూరు సెప్టెంబర్ 20..స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి 22.09.2025 సోమవారం నుండి ఆశ్వయుజ శుద్ధ దశమి 02.10.2025 గురువారం వరకు స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి శరణం దేవి శరన్నవరాత్రి మహోత్సవ కార్యక్రమములు నిర్వహించబడును.22 వ తేదీ సోమవారం ఉ.9.05 ని.లకు దూపకుంట్ల శబరి వరప్రసాద్ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ యువజన సంఘం వారిచే ఆర్యవైశ్య పతాకావిష్కరణ విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం గావించబడును. శరన్నవరాత్రులలో ప్రతి రోజూ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర స్వాములకు విశేష పూజలను నిర్వహించెదరు. పూజా కార్యక్రమాలన్నియు ఆలయ ప్రధాన అర్చకులు రాతన గురు ప్రసాద్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. శరన్నవరాత్రి రోజులలో ప్రతిరోజు అమ్మవారికి వివిధ రకాల అలంకరణలు గావించెదరు.22 వ తేదీ సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి, 23 మంగళవారం , 24 బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి, 25 గురువారం శ్రీ కాత్యాయనీ దేవి, 26 శుక్రవారం శ్రీ ధనలక్ష్మీదేవి, 27 శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, 28 ఆదివారం శ్రీ మీనాక్షి దేవి, 29 సోమవారం శ్రీ సరస్వతి దేవి, 30 మంగళవారం శ్రీ దుర్గా దేవి, 01 వ తేదీ బుధవారం శ్రీ మహిషాసుర వర్దిని దేవి,02 వ తేదీ గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి అలంకరణలు నిర్వహించబడును. దసరా శరన్నవరాత్రుల శుభ సందర్భంగా నూతనంగా ఏర్పడిన వాసవి పూజా సమితి వారిచే ప్రతిరోజు ఉదయం 10.30 నిమిషములకు లలిత సహస్రనామావళి,11 గంటలకు అమ్మవారికి ప్రత్యేక అష్టోత్తర శతనామావళి, సోమవారం పసుపుతో, మంగళవారం కుంకుమతో, బుధవారం పూలతో, గురువారం కమల విత్తనాలతో, శుక్రవారం లక్ష్మి గవ్వలతో,శనివారం పచ్చని అక్షంతలతో, ఆదివారం పూలతో, సోమవారం అక్షంతలతో, మంగళవారం గోమతి చక్రాలతో, బుధవారం చిన్న గాజులతో, గురువారం కుంకుమతో అష్టోత్తర శతనామావళి నిర్వహించబడును. 23వ తేదీ మంగళవారం కుమారి పూజ, 25వ తేదీ గురువారం సుహాసిని పూజ ,29 వ తేదీ సోమవారం ఒడిబియ్యం కార్యక్రమము, 30వ తేదీ మంగళవారం నిమ్మకాయలతో దుర్గా సహస్రనామావళి, 30వ తేదీ మంగళవారం సాయంకాలం గాజుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడును. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు రాత్రి దేవాలయంలో 9:30 నిమిషములకు మహా మంగళహారతి గావించబడును. 3. 10. 2025 శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు అమ్మవారి పల్లకి దేవాలయం నుండి వాసవి కళ్యాణమండపం వరకు ఊరేగింపుతో బయలుదేరి ఉట్టికొట్టే కార్యక్రమం వసంతోత్సవం జరుపుకుని అమ్మవారి పల్లకి మరల గుడికి చేరును. పై కార్యక్రమములన్నియు ఆర్యవైశ్య సంఘం వాసవి పూజా సమితి వారిచే నిర్వహించబడును. దసరా శరన్నవరాత్రులలో పట్టణ ఆర్యవైశ్య సంఘమునకు సహకరిస్తున్న కర్నూలు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం, ఆవోపా సంఘం, వాసవి పూజా సమితి, ఆర్యవైశ్య వినాయక మండలి, కార్యవర్గ సభ్యులందరికీ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారిచే కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

## ఆశా వర్కర్స్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి...సిఐటియు





విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి:-సెప్టెంబర్ 20 ఈనెల 22న నంద్యాలలో జరిగే ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ శ్రీకాంత్,టి.శివరాం,మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య,పి.రామాంజనేయులు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు బి.వెంకటేశ్వరమ్మ ఆశాలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు అనుమతి కొరకు శనివారం స్థానిక లోకల్ ఫండ్ సత్రం దగ్గర గల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ సూర్య ప్రకాష్ కి మరియు పాత పేట కేంద్రం నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ అబ్దుల్లా కి వినతి పత్రాలు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో పేద గర్భిణీలకు బాలింతలకు పసి పిల్లలకు పేద ప్రజలకు ఆరోగ్యపరమైన సేవలు అందించడంలో మాతాశిశు సంరక్షణలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ప్రపంచ ఆరోగ్య సంస్థ చేత ప్రశంసించబడ్డారని టిబి లెప్రసీ ఎయిడ్స్ మరియు ఇతర సీజనల్ వ్యాధులకు సేవలు అందించడమే కాకుండా రకరకాల సర్వేల పేరుతో ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ సంబంధం లేని పనులతో పని భారాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. విపరీతమైన పని ఒత్తిడి వల్ల బిపి షుగర్ హార్ట్ ఎటాక్ మానసిక ఆందోళనలు తదితర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశాలతో గోడ్డు చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వాలు వారికి జీతాలు పెంచి ఆరు సంవత్సరాలు అవుతుందని ఈ మధ్యకాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విద్య వైద్యం ఖర్చులు కరెంటు బిల్లులు తదితరాలు విపరీతంగా పెరగడం వల్ల వారికి వచ్చే జీతాలు కుటుంబ అవసరాలకు సరిపోక అనేక రకాలుగా ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తామని సమస్యలు పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో పెట్టిందని అయితే అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా నేటికీ సమస్యలపై మాట్లాడడం లేదని ఇప్పటికైనా హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా మహాసభలలో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వాలపై పోరాటాలకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు చంద్రకళ,లక్ష్మి,మంజుల, లలిత,మేరీ,కవిత,సుశీలమ్మ, శిరీష,కుళ్లాయమ్మ,ప్రవల్లిక,కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేశకళ్యాణార్థం ఘనంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 20శ్రీ విశ్వావసు నామ సంవత్సర వర్షరుతువు, ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి (22-09-2025, సోమవారం) నుండి శుద్ధ దశమి (02-10-2025, గురువారం) వరకు శ్రీ భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడనున్నాయి.ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ శ్రీ విష్ణు సహస్రనామార్చన, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, పురుష సూక్త మంత్రపుష్ప పఠనం, అర్చనలు, విశేష అలంకార దర్శనాలు నిర్వహించబడతాయి.అలాగే ఆలయంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామివార్లకు మూలవిరాట్ వస్త్రాలంకరణ సేవ, ఉత్సవమూర్తుల వస్త్రాలంకరణ సేవ, వేదిక అలంకార పూజ, ఉత్సవమూర్తుల అభిషేక సేవ భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఈ మాసం 30వ తేదీ మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా లోకకళ్యాణార్థం మహా చండీయాగం ఘనంగా జరుగనుంది.కావున భక్తులు ఈ పవిత్ర కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని శ్రీ భగవత్ సేవా సమాజ్ నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల సూరయ్యవం కదార మధుమాఘం గురు ప్రసాద్ఇసనక్ర సత్యనారాయణగోపా జయ ప్రకాష్పార్థ సారధి కృష్ణఖండే హరినాథ్. పాల్గొన్నారు.



## నవరాత్రి శోభాయాత్రకు సిద్ధమైన మహానంది ఉత్సవమూర్తులు

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 20-నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆనవాయితీ ప్రకారం నంద్యాల పట్టణంలోని శ్రీ పార్వతీ సహిత బ్రహ్మనందీశ్వర స్వామి ఆలయానికి మహానంది క్షేత్రం నుంచి ఉత్సవమూర్తులు రేపు (21వ తేదీ, ఆదివారం) సాయంత్రం 4.00 గంటలకు బయలుదేరుతాయి.ఈ సందర్భంగా గ్రామాంతర పూజలు నిర్వహించనున్నారు. మహానంది క్షేత్రం పొలిమేర వరకు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు జరగనుంది. అనంతరం శ్రీ గంగా కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. శ్రీనివాసరెడ్డి గారు మర్యాద పూర్వకంగా సాగనంపుతారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**